# "మృత్యువు లేని మహాజ్జీవనము"

## (THIRUARUTPA-DEATHLESS GREAT LIFE)

TELUGU LANGUAGE




**"అనుగ్రహించే గొప్పదైన జ్యోతి, అనుగ్రహించే గొప్పదైన జ్యోతి**
**అద్వతీయకరుణాజ్యోతి, అనుగ్రహించే గొప్పదైన జ్యోతి"**

1. తలచి తలచి అనుభవించి అనుభవించి,ఆస్వాదిస్తూ నిన్నే!
నిండి నిండి కారుతున్న కన్నీరువల్ల ఒళ్లంతా
తడిచి తడిచి అనుగ్రహామృతమే శుభనిధియే తానుగా
జ్ఞాన నర్తనమాడు నాపతి నాహక్కునాయకుడవు నీవే అని
స్తుతించి స్తుతించి నమస్కరిద్దాం రండి ఓ లోకజనులార!
మృత్యువులేని మహజ్జీవనము జీవిద్దాం చూడండి!
అతిశయము కాదు అబద్ధమంతకంటే కాదు సత్యమిదియే చెపుతున్నాను
హిరణ్యసభలో సూక్ష్మసభలో ప్రవేశించే శుభతరుణమిదే!

2. ప్రవేశ సమయమిదేచూడండి నా ప్రియజనులార!నేనే
చెబుతున్నాను నావి అబద్ధపు మాటలు అని అనుకోవద్దు.
ప్రాణాంతకాలములో బంధువులు,కన్నవాళ్ళు, మిగితావాళ్లు,
ఆస్తులు, లౌకిక వస్తువులు తోడుగా మనవెంటరావు.
అత్యంత రుచికరమైన ఇక్షురసమా!ఎర్రటిఫలమా!కొండతేనె!
సత్ఫలితమా!చేతివస్తువా!విలువకట్టలేని మణి!
తగిన అద్వితీయమహత్పతి!దయానిధి! గతి,సత్యము
అని అర్చించండి భక్తితో స్వామిని నమస్కరించండి.

3. వినమ్రుడై వినమ్రుడై నమస్కరించి నమస్కరించి పాడండి ఓ లోకజనులారా!
హే పరంపర చిదంబర పరాపర వర!
తెగించి వచ్చిన వేదాంత శుద్ధ అనుభవరూపా!
తురీయశిఖర అనుభవకారకా! శుద్ధ సిద్ధాంతమైన
అద్వైతస్థితి మహత్సుఖదాత!సమరససన్మార్గసత్య
ప్రదాత! ప్రకృతిలో సత్యమైన ఏకైకపతి అని
పరిపక్వమనసుతో స్థిరముగ తలచి స్తుతిస్తే ఆక్షణమే
చూడని దృశ్యాలు అన్నీ ..........చూడొచ్చు రండి .

4. చూసిదంతా అనిత్యమే విన్నదంతా అశాస్త్రమే
చదివిందంతా అబద్దమే  వృథాయే
భుజించినదంతా మలమే అనుకున్నదంతా లోపమే
లోకజనులార ఇప్పుడుదాక నిజాన్ని తెలుసుకోలేదే?
చెప్పడానికేంటి ?ఇక నీవు సమరససన్మార్గ

సత్యమార్గాన్ని ఆచరించి సత్యవస్తువును అనుభవంతో తెలుసుకుని
సూక్ష్మాలయంలో స్వామి అనుగ్రహాన్ని పొందండి
మరణాన్ని జయించే వరాన్ని పొందుదాం ఆనందాన్ని అనుభవిద్దాం

5. ఆనందిద్దాం అన్నిలోకాలు స్తుతించేటట్లు జీవిద్దాం
సర్వసమర్థమైన సిద్ధి, దైవత్వము పొందుదాం
ప్రియజనులారా!ఇటు రండి సమరససన్మార్గమును చేరితే
అన్తః స్వరూపము ఇటు హిరణ్మయస్వరూపముగా మారి
కరిగిన బంగారములా ప్రకాశిస్తున్న ప్రకాశపు ప్రకాశమే! జ్ఞానామృత!
జ్ఞానపూరణ! వేదాంతార్థశిఖరపు అర్థరూపా!
దుష్టులు పొందేందుకు అరుదైన మణి! సూక్ష్మసభ యొక్క
మహౌషధమా! అని స్తుతిస్తే పాపాలన్నీ తొలగించును.

6. చెడునంత మంచి అని గొప్పమనసుతో అనుగ్రహించి
బాలునికి అనుగ్రహామృతానిచ్చి జ్ఞానాన్నిచ్చిన సామర్థ్యమైన
మృత్యువుని తొలగించిన,ప్రకృతి ఆనందానుభవస్వరూపమైన
ఆలయమున కొలువైన అనుగ్రహమహజ్యోతిని,
కరుణాస్వరూపము కలిగి గుండెలో నిండిన
ఏక వస్తువుని,మహత్కరుణతోకూడినమహాపతిని
మనం చేరి చావులేని క్షేమాన్ని పొందుదాం! లోకజనులారా!
మంచి తరుణము ఇదే! అత్యంత శీఘ్రముగా రండి.

7. నీవు వేరా? నేను నీకు ప్రియమిత్రుడిని కాదా?
పెద్దమాటలు చెబుతున్నా కాని అసత్యమాటలు చెప్పట్లేదే!
శరణమిచ్చి అనుగ్రహమృతాన్నిచ్చి నన్ను గొప్పగా చేసి
అద్వతీయ మహత్ సుఖాన్నిచ్చిన ఏకైక మహత్ పతిగ
గొప్పగా శుభదినములో పవిత్రదేహము ధరించి
సిద్ధలీలలు చేసె మహద్దినము ముందున్నది
ఇదే మంచి తరుణము! ఇటు రండి లోకజనులార!
రండి! అన్నీ అనుకున్నట్లు పొందుతారు త్వరగా!

8. త్వరగా త్వరగా పొందుదాం మేదిని జనులారా! ఇక్కడ
నిజమే నిజమే చెబుతున్నాను మీరు వేరుగా అనుకోవద్దు
వృద్ధాప్యము నుండి తిరిగి యౌవనం పొందడానికి
చచ్చినవాళ్ళు కూడా తిరిగి లేచేటట్లుగా లీలలు చేయడానికి
త్వరత్వరగా సర్వము చేయగలగే ప్రభువు సిద్ధపురుషుడు
వచ్చే సమయమిదే వరమును పొందుదాం. మీరు
ఏడ్చి ఏడ్చి మనస్సు కరిగి కంటిలో నీరు కారగా
కరుణానర్తనరూప భగవంతుడిని గుండెలో పెట్టండి ఆనందంగా.

9. ఆనందంగా లోకంలో చిరకాలము లోకమంతా
జీవించేట్టు చేసే అనుగ్రహమహజ్యోతి భగవంతుడు వచ్చే తరుణము
స్పష్టమయ్యే సమయము ఏది అని అనుకోవద్దు. ఇదే!
చచ్చినవాళ్ళను లేపే హఠాత్ ఘడియ ఇదే లోకజనులార!
దాచి చెప్పేవాణ్ణి కాదు నేను ధృఢమైన గొంతుతో ఘోషిస్తున్నాను.
కొంచెం కూడా భయం లేదు. యదార్థమును గ్రహించి చెబుతున్నాను
సూక్ష్మాలయములో నా తండ్రి ఇచ్చే అనుగ్రహాన్ని పొందేందుకు
కోరిక వుంటే రండి ఇటు స్నేహితులారా!

10. కోరిక వుంటే రండి ఇటు అనుగ్రహమహజ్యోతి, మహత్పురుషుడు
తల్లిగా తండ్రిగా అనుగ్రహించే కరుణామూర్తి,
నేరములన్నీ తొలగించి నన్నాదుకొని అనుకున్న వరాలన్నీ ఇచ్చిన
సర్వము చేయగల సిద్ధపురుషుడు నా ప్రాణములో కలిసాడు.
ప్రకాశమైన సహజ అనుగ్రహగొప్పనర్తనం చేసేందుకు
నిష్కళంక మనసుతో అనుగ్రహించేందుకు ప్రత్యక్షమయ్యే శుభదినమిదే!
మోసమాటలు అనుకోవద్దు. భ్రమపడొద్దు లోకజనులారా! రండి!
త్రికాలములోనూ నాశనము లేని వరమును పొందేందుకు.

11. పొందండి ఓ లోకజనులార ఇదే శుభతరుణము చూడండి!
అనుగ్రహమహజ్యోతి మహత్పతి నాతండ్రి వచ్చే తరుణము
అరుదైన దైవామృతాన్ని ఆనందముతో ఇచ్చి అనుగ్రహించాడు నాకు
మీరు చూడని దృశ్యాలన్నీ చూపించే తరుణమిదే!
సందేహముతోయెటూ భ్రమించొద్దు సుఖము నా లాగానే పొందండి

నేను వేరు నీవు వేరని అనుకోకుండా చెబుతున్నా
ఛిద్రమతగోతి నుండి బయల్పడి సత్యమునే తెలుసుకొనండి
నాశనము లేని ఒక మార్గమైన సన్మార్గము పవిత్రమార్గమును పొందివచ్చాను.

12. పవిత్ర మార్గం ఒక్కటే అదే సమరస సన్మార్గము
శివమార్గము అని తెలుసుకుని ఓ లోకజనులార చేరండి! ఈ
మార్గములో నన్నాదుకొని అనుగ్రహామృతము నిచ్చిన
కరుణామూర్తి, శక్తులన్నింటిని ప్రసాదించిన దివ్యమూర్తి
మహత్ మార్గములో లీలలు చేసి స్వచ్ఛమనసుతో అనుగ్రహించే
మహత్ కరుణా స్వరూపముతో వచ్చే తరుణమిదే
దృష్టమార్గవర్తనులై సంచరించొద్దు.చంచల మవ్వొద్దు.
తీక్షణబుద్ధితో ఏకాభిప్రాయముగా సత్యాన్నే పలుకుతున్నాను.

13. నిజాన్ని మాత్రమే చెబుతున్నా! ఇటు వచ్చి చేరండి లోకజనులార!
నా పల్కుల్ని సందేహించి అస్థిరత్వం పొందద్దు!
సామాన్యునిగా భావించవద్దు సర్వము చేయగలిగినవాడు,
నాలో తిష్ఠేసుకొని చెబుతున్నాడు ఇది వినండి మీరు
స్పష్టముగా శుద్ధశివ సన్మార్గమును...........
ఆచరించి త్వరగా జ్ఞానాన్ని పొందండి. సత్యజీవనాన్ని ఇచ్చేందుకు
దర్శనమిచ్చే ఒక్కవైశిష్ట్యరూపుడైన భగవంతుడు అని స్తుతించబడే
కరుణానిధి వస్తున్న తరుణమిదే కదా!

14. స్వయముగా బ్రహ్మాండమే నీవే మళ్ళీ ఏమి లేనివాడుగా
ఏకైకపతిగా వుంటున్న నా తండ్రిని నా తల్లిని
ఆకాశమనే ఆ ఆకాశమూలమునే, ఆ ఆకాశమూల ప్రారంభమే
కరుణాప్రభువని భక్తులు ధ్యానించే అంతరంగమునకొలువైన
తేనె!ఎర్రపాకముల రుచించే శ్వేతామృతాన్ని
సూక్ష్మసభలో మహజ్జీవనమును ధ్యానించండి! లోకజనులార
జన్మించిన శరీరము నశించదు, ప్రతి ప్రళయకాలములందు పూజించబడే!
అత్యంత గొప్ప సిద్ధిని పొందుతారు ఇది సత్యవచనము

15. సత్యవేదాంతమంతా, సిద్ధాంతమంతా
ఉన్నతంగా తెలిసిన జ్ఞానములో స్వయంయదార్థజ్ఞానము అరుదు
నిత్యసూక్ష్మ సభా మధ్యమున నిండు నర్తనం చేసే
నిత్య పరిపూర్ణమైన నరశిఖామణిని,
అలాంటి యొక మహత్పతిని,అరుదైన ఔషధాన్ని, సర్వజ్ఞుని,
ఆత్మని, నా ఆత్మలో ప్రతిష్ఠించిన దయానిధిని,
శక్తినంతా నాకు ఇచ్చిన శివగతిని, లోకజనులారా!
ధ్యానించి స్తుతించండి. పాపాలు అన్నీ తడబడేటట్టు!

16. నిందలేని మనసులో నిండిన మహజ్యేష్ఠుడిని,
స్థితినంతా చూపించి అనుగ్రహస్థితినిచ్చిన గురువుని,
నాతండ్రిని నా తల్లిని,నా రెండు కంటిపాపల్ని,
నా ప్రాణాన్ని నాభావాన్ని నాబుద్ధినొక్క బుద్ధిని,
నా ధ్యానములో మహద్రుచిని, శ్వేతామృతాన్ని సర్వమూ...
చేయసమర్థుడపైన ఏకైకప్రభుపైన శివుణ్ణి లోకప్రజలారా !
ఆదిమలం, అంధకారం, నశించేట్టుగా ధ్యానించండి.
మీరు భయాన్ని నశింపజేసి అన్యకాలభయాన్ని తొలగించండి.

17. ప్రయత్నించి లోకములో లక్ష్యాన్నిచేరని మూఢమతాలు అన్నీ
నశించి నాశనము అయ్యేందుకు ఏ మోసమూలేని
అభ్యసించిన సన్మార్గము సర్వత్రా స్థిరమయ్యేందుకు
మన స్వామి ప్రత్యక్షయ్యే శుభతరుణమిదే చూడండి.
నిద్రతరువాత మాములుగా లేచేటట్టుగా మరణించినవాళ్ళంతా
ప్రత్యక్షముగా లేచే సమయమిప్పటి నుంచి జరుగుతుందీ! మీరు
అభ్యసించి తెలుసుకునేందుకు త్వరగారండి. చదవని చదువునీ
చదివేద్దాం. అనుభవిద్దాం. పొందేద్దాం సుఖాన్ని!

18. సుఖాన్ని తెలుసుకోకుండా బాధని మాత్రమే తెగించి తెలుసుకున్నారు ఓ లోకజనులారా!
కల్లాకపటం తెసుసుకున్నారు. పవిత్రాన్ని మాత్రం తెలుసుకోలేకపోయారు.
ఇహపరాలు రెండూ తెలుసుకోలేదు. ఏంటి మీ ఉద్దేశ్యము?
ఏంచేస్తారు మరణమొచ్చేటప్పుడు? ఎటు పాకుతారు? అహో
తనను తాను తెలుసుకోలేనివారలారా! పరమాత్మని తెలుసుకొని అక్షయజ్ఞానం

అమృతస్వరూపము దర్శించి అనుగ్రహాన్ని పొందేద్దాం
నా ముఖం తెలీనట్లు వుంటున్నావే! నేను తెలీదా?
మహాత్ములంతా స్తుతించే అనుగ్రహ పరమయోగి పుత్రుడను నేనే!

19. నేను చెబుతున్న పదాలన్నీ నాయకుని మాటలే
నమ్మండి ప్రజలారా! శుభతరుణమిదే!
ఆకాశం చెప్పిన మాణిక్య సభలో నర్తనం చేసే మన ఉత్తముని
రాకని ఎదురుచూస్తూ వాని అనుగ్రహముతో వరాలన్నీ పొందేందుకు
తేనెలా ఉప్పొంగుతున్న నా మనస్సునుంచి లేస్తున్నాను. మీరు
తెలుసుకొని రండి. వెంటనే మేల్కొనండి. సిద్ధిని పొందొచ్చు
అన్నీ బోధించాను. కరుణతో ఉపదేశించాను చూడండి
నేను అనుభవిస్తున్న ఆనందాన్ని మీరు పొందేందుకు!

20. ప్రత్యేకముగా చెబుతున్నాను ఇది వినండి! ఇటు చూడండి!
వంకరమనసనే కోతివల్ల లజ్జావంతులైన ఓ లోకజనులారా!
కళంకముతో కూడిన మీ నుండి ఒక్క ప్రయోజనము కోరడంలేదు నా
సత్యవచనాన్ని అసత్యవచనముగా మార్చి అనుకోవద్దు.
చెప్పిన మతాలు అన్నీ అబద్ధాలే వాటిలో
ప్రవేశించొద్దు "సివమ్" ఒక్కటే వస్తువు అని అనుభవములో తెలుసుకోండి,
అర్చించండి. సూక్ష్మసభానర్తనాన్ని తెలుసుకొని స్తుతించండి.
సిద్ధినంతా ఈరోజే సత్వరముగా అందుకోండి.

21. చేరండి ఐక్యముతో సమరససన్మార్గ
పవిత్రమార్గమే మహత్ మార్గము సిద్ధినంతా పొందవచ్చు
తెలుసుకోండి తినేందుకు నిద్రించేదుకు తెలుసుకున్నారుగాని
లోకమంతా చూడబోయే ఒక్క రహస్యాన్ని మాత్రం తెలుసుకోలేదే
జీవితకాలంలో అందరికీ తెలిసేట్టు మృత్యువు ఒకటి వుంది. అహో!
మృత్యువంటే జడము, ఒక్క క్షణము కూడా ఆగదే సమ్మతమా
చేరండి మరణాన్ని ఆపేద్దాం చూడండి
అద్వితీయ సూక్ష్మసభానర్తనాన్ని దర్శించండి.

22. చేసిన చెడునంతా క్షమించి అనుగ్రహిస్తాడు. సారూప్యముతో
దైవిక నర్తనము చేసే మహత్ కరుణా అనుగ్రహమూర్తి అంతరంగమున
సత్ జ్ఞానముతో ధ్యానించండి. సమరససన్మార్గము
చేరు అనీ ఉపదేశిస్తున్నాను భూజనులారా! నన్ను మీరు
తిట్టినాకూడా ఆనందపు మాటలుగా ఆశీర్వచనముగా స్వీకరిస్తాను
మనసులో బాధపడను పరువంతా పోయినదారిలో వదిలేశాను.
అబద్ధాలు కొంచెం కూడా ఆడను. సత్యమే
చెబుతున్నాను మీరంతా పవిత్రతను పొందేందుకు.

23. భోగాలన్నీ అశాశ్వతములు ఇంత ఐశ్వర్యమంతా అబద్ధమే
కొత్తగా చెప్పటానికేమిలేదు సూక్ష్మబుద్ధితో మీరు చూసినవే
భ్రమలో వున్న లోకజనులార! అంధకారలోకములో మృత్యువు తగదు
మృత్యువు లేని మహజ్జీవనము జీవించేందుకు రండి ఇటు!
సత్వస్తువును పొందేందుకు చేరు శుద్ధశివసన్మార్గమును స్థిరముగా
చేరండి సూక్ష్మసభామృతం తాగేందుకు ప్రియమైన
దైవానుగ్రహముతో అనుకున్నవరాలూ పొందుతారు నీతో
చేరేవారేగాని నిన్ను నిలిపేవారు ఎవరూ లేరు.

24. తరువాత తెలుసుకుందాములే అని కొంచెం ఆగివుంటార్లే కాని,
మృత్యువనే మహత్ పాపిష్ఠివాడు వచ్చేస్తాడే అహో!
కొద్దిగా కూడా మీరు దాని ఆపలేరే!
సమరససన్మార్గ సంసర్గలు తప్ప దాన్ని
ఎదుర్కొని ఆపేవాళ్ళు ఏ లోకములో కూడా ఎవరూ
లేరు చూడండి! సత్యమైన నా మాటలతో ఓ లోకజనులార!
పట్టిన పట్టుదల అన్నింటిని పట్టుకోకుండా వదిలినవాళ్ళ మనసు
సర్వపట్టుని పట్టుకుంటుంది ఎప్పటికీ మృత్యువుని చేరరు.

25. మరణించిన పిదప మోసేటప్పుడు ఆర్తనాదం చేస్తున్నారే లోకజనులార!
మరణం లేని మహద్వారమును మీరు ఎందుకు పొందరు?
మీరు మరచినట్టున్నారు వృద్ధత్వము, రోగాలు సమ్మతమా మీకు?
మరిచిపోయి కూడా దీన్ని స్మరిస్తే మహాత్ముల మనస్సు వణుకుతుంది చూడండి!
శ్రేయస్కరమైన సన్మార్గమొక్కటే రోగాన్ని వృద్ధత్వాన్ని మరణాన్ని

చేరకుండా తొలగిస్తుంది.తెలుసుకొని రండి ఇటు.

పుట్టిన ఈ జన్మలోనే నిత్య సత్య జీవనము

పొందేయొచ్చు మహదానందాన్ని అనుభవిద్దాం త్వరగా.

26. తగిన మాట చెబుతున్నాను ఐక్యములో నీకు

మిత్రుడినే కాని శత్రువునని అనుకోవద్దు ఓ లోకజనులారా

విద్యావంతులు విద్యారహితులు నశించేది చూస్తున్నాము

ఇంద్రియాలన్నీ నశించేట్టు వచ్చే మృత్యువు సమ్మతమేనా?

కొంచెం కూడా దీన్ని సమ్మతించదు నా మనస్సు మీ

స్వమనసు పాషాణమా క్రూరమా తెలిదే!

ఇప్పుడే దీన్ని ఆపేద్దాం నాతో కలవండి.

నా మార్గము మృత్యువుని నశింపజేయు సన్మార్గము.

27. సన్మార్గ మహద్గుణవంతుల ప్రభువుని నన్ను

మోస్తున్న మహత్ పతిని అద్వితీయ సభాపతిని

మంచి మార్గములో నడిపించి సన్మార్గ సంఘం

మధ్యలో నిల్చోబెట్టి అనుగ్రహామృతాన్నిచ్చిన నాయకుని

పాపమార్గస్థుడికి అరుదైన పుణ్యవంతుడిని జ్ఞాన

పూరణ సత్యవస్తుగా కొలువైన మహౌషధాన్ని

అసత్యమార్గమునుంచి రక్షింపజేసి అనుగ్రహించి ఆలయములో నర్తించే

అనుగ్రహమహజ్యోతిని లోకజనులార! తెలుసుకునేందుకు చేరండి.

28.లౌకిక జీవనపాపాలనుండి నివారించిన వారి హృదయంలో

సత్యముగా తిష్ఠవేసుకొని అనుగ్రహించే ఉత్తమ సద్గురువుని

ఎదురుపడి ఎవరివల్లా కూడా తెలుసుకోలేని అరుదైన

నిత్య ఆకాశవస్తుని అన్ని స్థిరాలు తానే అయి

ఎక్కెందుకు అనువైన ప్రకృతి సత్యాన్ని

సర్వసమర్థత్వాన్ని నాకు ఇచ్చిన పతిని

ఏకైక బంధువని చేరండి ఓ లోకజనులార! స్తుతించండి ఆనందించి

మనసంతా ఆనందముతో కరిగి ఉన్నది ఉన్నట్లు ధ్యానించండి!

"అనుగ్రహించే గొప్పదైన జ్యోతి, అనుగ్రహించే గొప్పదైన జ్యోతి అద్వితీయకరుణాజ్యోతి, అనుగ్రహించే గొప్పదైన జ్యోతి"

Translated by Dr.Sayyad Subani and Ashish Acharya from the book "Footsteps of Saint Ramalingam" with permission from the author Mr B Kamalakannan. (Publisher: Vanathi Pathippkam, 2014).
Web: http://ramalingaperumanar.com/documents/Thiruarutpa_English.pdf